# యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్న డా. నాగుల సత్యం గౌడ్

సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రజాకవి, తత్వవేత్త, ఆధ్యాత్మిక విశ్వ గురువు, మానవ విలువల పరిరక్షణ జాతి అధ్యక్షులు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించారు. సామాజిక సేవలు, ఆధ్యాత్మిక సేవలు, రచనల ద్వారా విశేష కృషి చేసినందుకు గాను డాక్టర్ సత్యం గౌడ్‌ను ఇంటర్నేషనల్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును హైదరాబాద్ రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి పలు సంస్థల వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా హాజరయ్యారు. డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, డాక్టర్ పి. ఝాన్సీరామ్, సినీ నటి ఐశ్వర్య తదితరులు డాక్టర్ సత్యం గౌడ్‌ను పట్టు శాలువాతో సత్కరించి, మెడల్, బొకే, సన్మాన పత్రంతో పాటు యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, డాక్టర్ సత్యం గౌడ్ ఆధ్యాత్మిక సేవలు, సామాజిక సేవలు, రచనలు అమూల్యమైనవని కొనియాడారు. సమాజానికి మార్గదర్శకంగా నిలిచే ఆధ్యాత్మిక జ్ఞానం కలిగిన వ్యక్తిగా ఆయన సేవలు ప్రశంసనీయమన్నారు. అనంతరం డాక్టర్ సత్యం గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మనసును నియంత్రణలో ఉంచుకుని ప్రశాంతంగా జీవించాలని సూచించారు. మానవత్వం, సేవాభావం, పరస్పర సహకారం సమాజానికి అత్యంత అవసరమన్నారు. యువత, విద్యార్థులు దేశాభివృద్ధికి పునాదులని పేర్కొంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజికవేత్తలు, గురువులు, కవులు, రచయితలు, నృత్య కళాకారులు, టీవీ ఆర్టిస్టులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు




# రెవిన్యూ శాఖలో అవినీతి తిమింగాళాల రాజ్యం
## ఫైల్ కదలాలంటే కట్నం.. పట్టా కావాలంటే లక్షల డీల్

(ప్రత్యేక కథనం)

సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :

రెవిన్యూ ఆఫీస్ అంటేనే సామాన్య ప్రజలకు వణుకు పుట్టించే పరిస్థితులు నెలకొన్నాయి. ఫైల్ కదలాలంటే మూట ముట్టాల్సిందే అన్నది ఇక్కడ అలిఖిత నియమంగా మారిపోయింది. ఫైల్‌ను బట్టి రేటుడ పనిని బట్టి ప్యాకేజ్‌డ ఇదే ఇప్పుడు రెవిన్యూ శాఖలో నడుస్తున్న "అధికారిక అవినీతి వ్యాపారం". ఒక ఎకరా పట్టా కావాలంటే లక్షల రూపాయలు కట్నంగా ఇవ్వాల్సిందేనని బాధితులు వాపోతున్నారు.

లంచం ఇవ్వని ఫైళ్లు నెలల తరబడి అలమారల్లో మగ్గిపోతుంటే, "డీల్ కుదిరిన" ఫైళ్లు గంటల్లోనే కదిలిపోతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్యూన్ నుంచీ పై అధికారివరకూ లంచాల గొలుసు

రెవిన్యూ ఆఫీస్‌లో అడుగుపెట్టిన క్షణం నుంచే లంచాల డిమాండ్లు మొదలవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్యూన్ దగ్గర మొదలైన డిమాండ్, క్లర్క్, =×, సర్వేయర్, తహసీల్దార్ స్థాయివరకు చేరుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రతి మెట్టు దాటాలంటే "విడతల వారీగా" లంచం చెల్లించాల్సిందేనని బాధితుల ఆవేదన.

భూమి కొలవాలంటేడ రూ.5,000 కచ్చితం!

కొంతమంది =×లు భూమి కొలవడానికి ఒక్కసారి వస్తేనే రూ.5,000 ఇవ్వాల్సిందేనని బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

డబ్బులు ఇవ్వకపోతే "ఇంకో తేదీ", "సిబ్బంది లేరు", "పై నుంచి ఆదేశాలు లేవు" అంటూ తప్పించుకుంటున్నారట.

లీడర్లకు రెడ్ కార్పెట్‌డ సామాన్యుడికి చిదరింపులు

సామాన్య ప్రజలు ఆఫీస్‌కు వెళ్తే మాటల దాడులు, చిదరింపులు, నిర్లక్ష్య వైఖరి ఎదురవుతుండగాడ అదే స్థానిక లీడర్లు, దళారులతో వెళ్తే చైర్లు వేసి, టీకాఫీలతో మర్యాదలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఫైళ్లు ఆఫీస్‌లో కాకుండా హోటళ్లలో, ప్రైవేట్ ఇండ్లలో డీల్ అవుతున్నాయన్న ఆరోపణలు పరిస్థితి తీవ్రతను చెప్పకనే చెబుతున్నాయి.

ఏసీబీ దాడులుడ పుట్టని భయం

ఏసీబీ దాడులు జరుగుతున్నప్పటికీ రెవిన్యూ అధికారుల్లో భయం పుట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

"ప్రభుత్వాలు మారినా అధికారులు మారడం లేదుడ దొరికినప్పుడు చూసుకుంటారు లేడ" అన్న ధోరణితోనే కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి.

మంత్రి, ఎమ్మెల్యే, పై అధికారులు ఉన్నారుగా!

తమకు రాజకీయ అండదండలు ఉన్నాయన్న ధైర్యంతోనే కొందరు అధికారులు బహిరంగంగానే లంచాల వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.


దీనివల్ల నిజాయితీగా పని చేసే కొద్దిమంది అధికారులకూ చెడ్డపేరు వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల ప్రశ్న చర్యలు ఎప్పుడు?

రెవిన్యూ శాఖను ప్రక్షాళన చేసే బాధ్యత ఎవరిది?

లంచాల గొలుసును తెంచే ధైర్యం ప్రభుత్వానికి ఉందా?

ఏసీబీ దాడులు కాగితాలకే పరిమితమా? లేక నిజంగా అవినీతి తిమింగాళాలపై ఉక్కుపాదం మోపుతారా?




సామాన్యుడికి న్యాయం జరగాలంటే రెవిన్యూ శాఖలో జరుగుతున్న ఈ అవినీతి మురికి బయటకు రావాల్సిందేనని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంబాల అనిల్ అశ్వద్ధామకు పరామర్శ
### ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ




సామాన్యుడి అస్త్రం కమలాపూర్:

టేకుమాట్లా మండలం సోమనపల్లి గ్రామంలో అంబాల అనిల్ అశ్వద్ధామ అమ్మగారైన అంబాల సుగుణ అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సోమనపల్లి ఎస్సీ కాలనీలో అంబాల అనిల్ అశ్వద్ధామ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనిల్ అశ్వద్ధామ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామచంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రేణుకుంట్ల సంపత్ మాదిగ నేటిధాత్రి దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మారపేల్లి చంద్రమౌళి అంబాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు


# నిడిగొండ సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్ సంక్రాంతి సంబరాలు

సామాన్యుడి అస్త్రం జనగామ



నిడిగొండ సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్ పాఠశాలలో శనివారం రోజు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ ఉత్సవంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పోషకులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు సంక్రాంతి ముగ్గులతో, రంగవల్లులతో ఆటపాటలతో అలంకరణలతో, గొబ్బెమ్మలతో, భోగి వంటకాలతో భోగి మంటలతో, హరిదాసు సంకీర్తనలతో నాట్యాలతో గాలిపటాలతో కళకళలాడింది. ఈ ఉత్సవాన్ని డైరెక్టర్ పిన్నింట్ ఉపేందర్ రెడ్డి స్వాతి ప్రిన్సిపాల్ బి అపరంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు అందరికి శుభాకాంక్షలు తెలియ జేశారు.

# వడ్డెర ఓబెన్న 219వ జయంతి సందర్భంగా ఘన నివాళులు






సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట

ఇల్లందకుంట మండలంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబెన్న 219వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబెన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు గణనివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వడ్డెర సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పు దుర్గయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, వడ్డెర ఓబెన్న సామాజిక సమానత్వం కోసం, వడ్డెర సంఘ ఐక్యత కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి ఓబెన్న గారి సేవలు మరువలేనివని, వారి ఆలోచనలు నేటికీ ప్రాసంగికమని నాయకులు అభిప్రాయపడ్డారు. యువత ఓబెన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముద్దం రాజయ్య, శ్రీనివాస్ కుమార్, మహేష్, ఐలయ్యతో పాటు వడ్డెర సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కమలాపూర్‌లో రోడ్డు ప్రమాదం వృద్ధుడికి తీవ్ర గాయాలు

**మేము సేవకులం,అపదలో చికిత్స అందించడమే మా బాధ్యత**

**108 టెక్నీషియన్ ఉపేందర్**

సామాన్యుడి అస్త్రం కమలాపూర్:



కమలాపూర్ గ్రామ శివారులోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్ ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదంలో అంబాల గ్రామానికి చెందిన గండ్రకోట సారయ్య (65) తీవ్రంగా గాయపడ్డారు. కన్నూరు నుంచి అంబాల వైపు బైక్‌పై వెళు న్న సమయంలో ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనలో సారయ్య చేతి ఎముక విరిగి, తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే కమలాపూర్ 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈఎంటి బండ ఉపేందర్, పైలట్ చెలిక తిరుపతి గాయపడిన సారయ్యకు అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించి, తదుపరి వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా 108 టెక్నీషియన్ బండ ఉపేందర్, పైలట్ తిరుపతి మాట్లాడుతూ, "ప్రతి రోజు మా డ్యూటీలో భాగంగా సమాచారం అందిన వెంటనే ఒక్క నిమిషం కూడా వృథా కాకుండా బాధితులకు సేవలు అందిస్తున్నాం. కొన్ని సందర్భాల్లో తినడానికి కూడా సమయం దొరకదు. మేము సేవకులండ ప్రజల ప్రాణాలను కాపాడటమే మా బాధ్యత. ప్రభుత్వం మా సేవలను గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలి" అని పత్రిక ప్రకటనలో తెలిపారు.

# స్వర్గం సరోజ దశదిన కార్యక్రమంలో ఘనంగా నివాళులు



సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :

హైదరాబాద్ సైనిక్‌పురిలో ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గం రవి తల్లి స్వర్గం సరోజ దశదిన కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు పాల్గొని స్వర్గం సరోజ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ స్వర్గం సరోజ కుటుంబానికి అండగా నిలిచిన ఆదర్శవంతమైన మహిళ అని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, స్వర్గం రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణిరవీందర్, మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు కొండ రమేష్ గౌడ్, సర్పంచ్ మొండెద్దుల నాగరాజు, గాజుల శ్రీనివాస్, బొల్లపల్లి రవి తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు, ఈ దుఃఖ సమయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

